క్లుప్తంగా

ఇంజినీరింగ్ విద్యార్థులకు శిక్షణ

టెక్కలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం నుంచి మార్చి నాలుగో తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. 'డేటా ఎనాలసిస్ యూజింగ్ పైథాన్' అనే అంశంపై డేటా విజులైజేషన్, అనకొండా జూపిటర్ నోట్‌బుక్, ఎక్స్‌ప్లోరేటరీ డేటా ఎనాలసిస్, మిషన్ లెర్నింగ్, డేటా ఎనాలసిస్ విత్ పాండస్, డేటా మేనిపులేషన్ విత్ నంఫీ వంటి అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు.

27న మహేంద్ర రైతు సంఘం సమావేశం

మందస: మందస మండల మహేంద్ర రైతు సంఘం సమావేశాన్ని ఈ నెల 27న మందస పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎదురుగా నూతనంగా నిర్మించిన విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో నిర్వహిస్తున్నట్టు అధ్యక్షుడు బెస్త కామేశ్వరరావు సోమవారం తెలిపారు. సంఘం ఏర్పాటై 22 సంవత్సరాలు కావస్తోందన్నారు.

మంత్రి పరామర్శ



కైలాస్‌చౌదరి కుటుంబాన్ని పరామర్శిస్తున్న దృశ్యం

మందస: మండలంలో పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సోమవారం రాత్రి పరామర్శించారు. మూలిపాడు పంచాయతీలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కైలాస్‌చౌదరి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన జగన్నాథ్‌చౌదరి, హరిపురంలో తిరుమరెడ్డి కమల, జగన్నాథపురంలో దున్న సావిత్రమ్మ కుటుంబాలను కూడా పరామర్శించారు. మంత్రి వెంట ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్‌లు గుసిరి వెంకటరావు, జగన్నాథపురం పురుషోత్తం, సేనాపతి దివ్య, మాజీ సర్పంచ్ గౌరహరో మహంతి ఉన్నారు.

మామిడిపల్లిలో 104 వైద్య సేవలు

పలాస: మామిడిపల్లి గ్రామంలో సోమవారం 104 వాహనం ద్వారా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 75 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సూపరువైజర్ చెల్లూరు ఈశ్వరి, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్.పావని, హెల్త్ అసిస్టెంటు చిన్నారావు, ఆశ కార్యకర్తలు జ్యోతి, హేమలత పాల్గొన్నారు.

ఆదాయ అభివృద్ధికి పొదుపు నిధులు

ఇచ్ఛాపురం రూరల్: స్వయం శక్తి సంఘాలు బ్యాంకులో దాచుకుంటున్న పొదుపు నిధులను ఆదాయాభివృద్ధికి వినియోగించుకోవాలని ఏపీఎం సనపల ప్రసాదరావు అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో సీఎఫ్, వివోఏలతో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. సీసీ ఎ.రామకృష్ణ, మోహనరావు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థినికి బంగారు పతకం

కాశీబుగ్గ: పలాస మండలం రామక్రిష్ణాపురం సత్యసాయి విద్యాలయానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని హర్షిత కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించింది. సిల్వర్ జూబ్లీ ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబర్చడం ద్వారా పతకాన్ని దక్కించుకుంది. హర్షితను పాఠశాల యాజమాన్యం సోమవారం అభినందించింది.

సేవా సమితి ఆదర్శం

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీలోని బెల్లుపడ కాలనీకి చెందిన సేవాసమితి సభ్యులు ఆపదలో ఉన్న వ్యక్తికి ఆర్థిక సాయం చేసి ఆదర్శంగా నిలిచారు. 23వ వార్డుకి చెందిన బుట్ట భవానీ ప్రసాద్ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సమితి సభ్యులు అతని సోమవారం రూ.15 వేలు నగదుతో పాటు నెల రోజులకు సరిపడా బియ్యం, కిరాణా సరుకులను అందజేశారు.

నవధాన్యాలతో దిగుబడులు

వజ్రపుకొత్తూరు: నవ ధాన్యాలతో అధిక దిగుబడులు సాధించవచ్చునని పాతటెక్కలి సర్పంచ్ తుంగాన సుశీల అన్నారు. సోమవారం పాత టెక్కలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా నవధాన్యాల సాగుపై రైతులు, స్వయం శక్తి సంఘాల మహిళలకు అవగాహన కల్పిస్తూ పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. నవ ధాన్యాలతో భూసారం పెంచడం ద్వారా పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయని తెలిపారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పీఆర్‌పీ పెంటయ్య, జి.వెంకటరమణ, సీహెచ్ సంధ్యారాణి ఉన్నారు.

సచివాలయ ఉద్యోగి మృతికి సంతాపం

వజ్రపుకొత్తూరు రూరల్: గరుడబద్ర గ్రామ సచివాలయంలో వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బనన మాధవి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ గూడ గిరిజ, రాజాం పంచాయితీ సర్పంచ్ పిట్ట గీతారాణిలతో పాటు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు గూడ ఈశ్వరరావు సంతాపం తెలియజేశారు. మాధవి సేవలను కొనియాడారు.

● ప్రారంభం



తలతంపర పంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. పనులను ప్రారంభించిన సర్పంచ్ డాక్టర్ జగబంధు దొళాయి మాట్లాడుతూ.. ఉపాధి పనులతో వలసలను నివారించవచ్చన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యుడు బృందావన్‌సాహు, వార్డు సభ్యులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

-కంచిలి

● నేత్ర పరీక్షలు



జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యవరం కంటి ఆస్పత్రి సిబ్బంది మున్సిపాలిటీ పరిధి గొల్ల వీధిలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. పది మందిని కంటి అద్దాలకు, 15 మందికి శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో వైద్య సహాయకులు ఉగ్రసేన్, వార్డు పెద్దలు బాబూరావు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

- ఇచ్ఛాపురం

● ఆర్థిక సాయం



కేధారిపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఆశి కిరమణికి సన్యాసిపుట్టుగకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు రూ.7 వేల ఆర్థిక సాయమందించారు. రోడ్డు ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న కిరమణి ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్గనైజేషన్ సభ్యులు సోమవారం సాయం చేసి దాతృత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో సావాడ గణేష్, నీలాపు చిరంజీవి, దుర్గాశి రవి, మోహనరావు, గుజ్జు సాయికృష్ణ పాల్గొన్నారు.

-ఇచ్ఛాపురం రూరల్

విజయమే లక్ష్యంగా పని చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మంత్రి అప్పలరాజు, నియోజకవర్గ పరిశీలకుడు సూర్యనారాయణరాజు

- గృహ సారథుల శిక్షణలో మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: విజయమే లక్ష్యంగా గృహసారథులు, బూత్ కన్వీనర్లు పని చేయాలని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వ విధానాలను తెలియజేసి వారిని వైఎస్సార్‌సీపీ ఓటర్లుగా మార్చాలన్నారు. పలాసలోని క్యాంప్ కార్యాలయం ప్రాంగాణంలో సోమవారం నిర్వహించిన మందస మండల గృహసారథులు, బూత్ కన్వీనర్ల శిక్షణ శిబిరంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన మోసపూరిత చర్యలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రజలు చంద్రబాబు విధానాలను నమ్మలేదని.. అందుకే దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు వైఎస్సార్‌సీపీకి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విధానాలను నచ్చి 151 ఎమ్మెల్యే సీట్లతో పట్టం కట్టారని గుర్తు చేశారు. గృహ సారథులు వారికి కేటాయించిన ఇళ్లకు వెళ్లి పార్టీ ముద్రించిన కరపత్రాలు, పుస్తకాలను చదివి వినిపించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని తిరిగి పార్టీకి తెలియజేసే కార్యక్రమం చిత్తశుద్ధితో చేపట్టాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం తెలియజేయాలని, ఇంకా ప్రజలకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిపై దృష్టి సారించి వారికి లబ్ధిచేకూరేలా చూడాలని సూచించారు. ప్రభుత్వ పరిపాలనా విధానాలు, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందటమే లక్ష్యం కావాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనా విధానాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అప్పుడే మనం విజయం వైపు అడుగులు వేయడంతోపాటు 2024లో విజయం సాధించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని శాశ్వత ముఖ్యమంత్రిగా కొనసాగించుకోగలమన్నారు. గృహసారథుల బ్యాగు భుజాన వేసుకుని దాని గౌరవం ఏమిటో తెలియజేశారు. బూత్ కన్వీనర్లు ప్రతి ఓటును జల్లెడ పట్టాలని, నిద్రలో కూడా మీ పరిధి ఓటరు కోసం అడిగితే చెప్పేలా ఉండాలన్నారు. ప్రతి క్షణం పార్టీ కోసం ఆలోచిస్తూ ముందుకు సాగాలని.. అందుకోసం మండల నాయకత్వంతో పాటు పార్టీలో ఉన్న అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పార్టీ పరిశీలకులు సూర్యనారాయణ రాజు, మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, సీనియర్ నాయకులు హనుమంతు వెంకట్రావు, మందస ఎంపీపీ డాక్టర్ దానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున సూర్యారావు, జెడ్పీటీసీ సభ్యురాలు చంద్రమ్మ, వైస్ చైర్మన్ కొర్నాన ఆదినారాయణ, మందస పీఏసీఎస్ అధ్యక్షులు సాగ్ర డిల్లీరావు, వైస్ చైర్మన్ కొర్నాన ఆదినారాయణ, వైఎస్సార్ హార్టికల్చర్ బోర్డు మెంబర్ బత్తిని లక్ష్మణ్, మందస మండల యువజన అధ్యక్షులు మడియా రామకృష్ణ, జిల్లా యువజన కార్యదర్శి రాపాక శేషగిరి, మహిళా మండలి అధ్యక్షురాలు నీలాకుమారి, సచివాలయ మండల కన్వీనర్ చింతాడ గణపతి, సోషల్ మీడియా మండల కన్వీనర్ గున్న రమణ, మందస మండల విప్ గొరకల కేశవరావు, క్లస్టర్ ఇంచార్జులు డల్లి జానికీరెడ్డి, బాడ జగన్నాయకులు, కర్రి గోపాల్, దున్న హరికృష్ణ, పసుపురెడ్డి రాము, బృందావన్‌గౌడ్, మందస మేజర్ పంచాయతీ సర్పంచ్ చెరుకుపల్లి లక్ష్మణ్, సీనియర్ నాయకుడు దుంపల లింగరాజు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

సంతబొమ్మాళి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా అందరం కలిసి పని చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మర్రిపాడు, నౌపడ సచివాలయ పరిధిలో సోమవారం జరిగిన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 1026 కోట్లు అందించామని, రానున్న 15 నెలల్లో మరో రూ. 400 కోట్లు అందించటం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను వివరించి ఎంత లబ్ధిపొందారో వివరించాలన్నారు. జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అఖండ మెజారిటీతో టెక్కలిలో గెలిపొంది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామన్నారు. ప్రజల ఓటుతో గెలిచిన అచ్చెన్నాయుడు ఏ రోజైనా పేదవాడి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. అచ్చెన్న స్వగ్రామం నిమ్మాడలో కూడా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించామన్నారు.

కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంత రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు పిలక బృందాదేవి, అట్టాడ కల్పన, మండల సచివాలయ కన్వీనర్ ఎం.భాస్కరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అట్టాడ రాంప్రసాద్, పిలక రవికుమార్‌రెడ్డి, ఎల్.రాములు, బి.సుధాకర్, అంగ అప్పారావు, కె.సతీష్, ఎస్.భీమారావు, పి.రామకృష్ణ, ఎం.అప్పారావు, ఎన్ని మన్మథరావు పాల్గొన్నారు.

విధుల్లో ఎందుకింత నిర్లక్ష్యం

- అధికారులపై సబ్ కలెక్టర్ అసహనం



వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: స్పందనకు వస్తున్న వినతుల పరిష్కారంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారంటూ టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన స్పందన విభాగంలో పది వినతులు స్వీకరించారు. టెక్కలి మండలంలో జగనన్న హౌసింగ్ విషయంలో రోజూ లబ్ధిదారులు వస్తున్నారని, తక్షణమే పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించాలన్నారు. ఇదే విషయాన్ని గత వారం ప్రస్తావించామని అయినప్పటికీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. తిత్లీ తుపాను సమయంలో టెక్కలి మండలం రావివలసలోని మల్లన్న ఆలయం ముఖద్వారం, పాఠశాల సమీపంలో మంచినీటి ట్యాంకు మెట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని ఇప్పటి వరకు వాటికి మరమ్మతులు చేయలేదని పలువురు ఫిర్యాదు చేశారు. అలాగే ఇటీవల రావివలసలో నిర్వహించిన శివరాత్రి ఉత్సవాల్లో మల్లన్న ఆలయ ప్రాంగణంలో ప్రైవేట్ వ్యక్తులు ప్రసాదాల అమ్మకాలు చేశారని ఫిర్యాదు అందింది. తనకు ఇంటి స్థలం మంజూరు చేయాలని టెక్కలి చిన్నబ్రాహ్మణవీధికి చెందిన జి.చినమ్ముడు విన్నవించారు. తనకు చెందిన స్థలాన్ని కొంత మంది వ్యక్తులు ఫోర్జరీ సంతకాలు చేసి తప్పుడు పత్రాలు సృష్టించారని కోటబొమ్మాళి మండలం చిన్నబమ్మిడికి చెందిన వాన లచ్చుమ్మ వినతి అందజేశారు. ధర్మనీలాపురం రెవెన్యూ గ్రూపులో సర్వే నంబరు 14లో సుమారు 9 ఎకరాల సాగు భూమిని 22-ఏ రికార్డుల నుంచి తొలగించాలని ఆయా రైతులు కోరారు. అంగన్‌వాడీ ఆయా పోస్టును మంజూరు చేయాలని కోటబొమ్మాళికి చెందిన కూన హేమకుమారి విన్నవించారు.

ధాన్యం కొనుగోలు లక్ష్యం పెంచాలని మంత్రికి వినతి

కంచిలి: కంచిలి మండలంలో రైతులు ఖరీఫ్ కాలంలో పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే లక్ష్యం పెంచాలని మంత్రి ధర్మాన ప్రసాదరావును స్థానిక జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, కేసరపడ ఎంపీటీసీ సభ్యురాలు మెండ హైమావతి, సర్పంచ్ కప్పల చంద్రమ్మలు కోరారు. ఈ మేరకు శ్రీకాకుళంలో మంత్రిని తన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసి విన్నవించారు. మండలంలో ఆర్‌బీకేలకు సంబంధించి ధాన్యం కొనుగోలు టార్గెట్స్ పెంచాలని చేసిన విన్నపం మేరకు మంత్రి ధర్మాన వెంటనే జిల్లా సివిల్ సప్లయ్‌శాఖ అధికారితో మాట్లాడి, టార్గెట్‌ను పెంచమని డీఎంను ఆదేశించినట్లు లోలాక్షి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మండల పార్టీ నేత ఇప్పిలి క్రిష్ణారావు, స్థానిక నాయకులు మెండ మురళి, కప్పల యుగంధర్ ఉన్నారు.

విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలకు ఆహ్వానం

వజ్రపుకొత్తూరు: ఈ నెల 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలంలో గల ఉద్దానం రామక్రిష్ణాపురంలో కలాం సేవా సమితి ఆధ్వర్యంలో మండలస్థాయి విజ్ఞానశా ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థుల నుంచి ప్రదర్శనలు ఆహ్వానిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు జిల్లా ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అర్హులన్నారు. విజేతలకు బహుమతులు ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్నవారు ఈ నెల 24వ తేదీలోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్నీ వివరాలకు 97044 68224, 91773 05519 నంబర్లను సంప్రదించాలి.

గోసంరక్షకుడికి సత్కారం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబడంలో దాతల సహకారంతో గోవులకు రక్షణ కల్పిస్తున్న లక్కోజి ధర్మారావును స్థానికులు సోమవారం సత్కరించారు. మున్సిపాలిటీతో పాటు పరిసర ప్రాంతాల్లో రోడ్లపై తిరుగుతున్న గోమాతలను ప్రమాదాలకు గురికాకుండా ధర్మారావు ఆశ్రయం కల్పించి ఏడాది పూర్తికావడంతో ఆయన్ని దుశ్శాలువతో సత్కరించారు.

కార్యక్రమంలో గొల్లపల్లి రామారావు, ఉపేంద్ర, కోత బాబూరావు, చిట్టిమోజు రమణమూర్తి, గంగాధరరావు, సరస్వతి, అచ్యుతరావు, రామక్రిష్ణ ఉన్నారు.

సామాజిక న్యాయం

- నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షాతిరేకాలు



ఇచ్ఛాపురం రూరల్: నర్తు రామారావుకు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న నరేంద్రయాదవ్



కవిటి: మాట్లాడుతున్న ఎంపీపీ కడియాల పద్మ

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయానికి పట్టం కట్టారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ నర్తు రామారావును స్థానిక సంస్థల కోటాలో పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. రామారావుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం హర్షణీయమని కవిటి ఎంపీపీ కడియాల పద్మ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు అన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. దీంతో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి ప్రత్యేకంగా వెనుకబడిన యాదవసామాజిక వర్గానికి పెద్దప్రోత్సాహాన్ని అందించినట్టు అయిందన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ నూతలపాటి బాబూరావు, వైస్ చైర్మన్ వై.నీలయ్య, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు, మండల వ్యవసాయ సలహా కమిటి అధ్యక్షుడు దువ్వు కృష్ణారావు, పార్టీ నాయకులు రజనీకుమార్‌దొళాయి, పులకల శ్రీరాములు, పి.నీలాచలం, పద్మనాభంరెడ్డి, రవిప్రధాన్, బడ్డాయి మురళి, ఎన్ని అశోక్, బద్రి ప్రకాష్, దుద్ది ధర్మారావు, సనపల కృష్ణారావు, ఉప్పాడ శేషయ్య, వల్లభరావు ఉన్నారు.

యాదవులకు సముచిత స్థానం

ఇచ్ఛాపురం రూరల్: ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావు పేరును ఖరారు చేయడంతో జిల్లాలో యాదవులకు ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్ అన్నారు. సోమవారం ఆయన విజయవాడలో రామారావును కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ శాసన మండలిలో బీసీల భాగస్వామ్యంతో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్ర, జిల్లా యాదవుల తరఫున సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, మంత్రులు ధర్మాన ప్రసాదరావు, డాక్టర్ సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే సామాజిక న్యాయం

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం సాధ్యమని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. నర్తు రామారావుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. జిల్లా చరిత్రలో శాసన మండలిలో బీసీలైన యాదవులకు సముచిత స్థానం కల్పించడం ఇదే ప్రథమన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలమంతా ఐక్యంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తామన్నారు. సమావేశంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఇన్‌చార్జి ఆశి పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ కారంగి త్రినాథరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత నూకయ్యరెడ్డి, యాదవ సంఘ సభ్యుడు బదకల మోహన్‌దాస్, రంగాల కృష్ణారెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, ఇసురు తుల



ఇచ్ఛాపురం రూరల్: మాట్లాడుతున్న పార్టీ నాయకులు



కంచిలి: మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



సోంపేట: మాట్లాడుతున్న ఎంపీపీ దాస్

సీరాం, ఉప్పాడ రాజారెడ్డి, సాడి గురుమూర్తి పాల్గొన్నారు.

సముచిత స్థానం

టెక్కలి: నర్తు రామారావుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించి.. యాదవులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సముచిత స్థానం కల్పించారని అఖిల భారతీయ యాదవ సంఘం అధ్యక్షుడు జి.గురునాథ్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే యాదవ సామాజిక వర్గానికి అత్యున్న స్థానం కల్పించారని.. ఈ అవకాశంతో మరోసారి అభిమానం చాటుకున్నారన్నారు.

నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు

సోంపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి పదవులిచ్చి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కర్రి కామేశ్వరరావు, వెంకటనారాయణ, బతకల సతీష్, టెంక కృష్ణ పాల్గొన్నారు.

హర్షణీయం

కంచిలి: స్థానిక సంస్థల కోటాలో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావును ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశాన్ని మండల పార్టీ నేతలతో కలిసి మాట్లాడారు. మండల వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, జగనన్న సచివాలయాల మండల కన్వీనర్ కొణపల సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దుర్గాసి ధర్మారావు, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం, ఎస్ఆర్‌సి పురం నేత డొక్కరి బలరాం, నాయకులు రంగాల శ్రీనివాసరావు, పద్మతుల, పులి క్రిష్ణారావు ఉన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ అభినందనలు



మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి

ఇచ్ఛాపురం: ఎమ్మెల్సీ అభ్యర్థిగా రామారావును ప్రకటించడంపై మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతి దివ్య, లాబాల స్వర్ణమణి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రామారావుకు అభినందలు తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగాగా స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చెందిన రామారావుని ఎంపిక చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ ప్రాంతంపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారన్నారు.

యాదవ మహాసభ హర్షం



రాపాక చిన్నారావు

కాశీబుగ్గ: నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడంపై అఖిలభారతీయ యాదవమహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు రాపాక చిన్నారావు హర్షం వ్యక్తం చేశారు. పలాసలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ యాదవకులలకు ఇతర పార్టీలు గుర్తింపు ఇవ్వలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే తమ సామాజిక వర్గానికి గుర్తింపు వచ్చిందన్నారు. ఇప్పటికే జెడ్పీ వైస్ చైర్మన్, పలాస, మందస ఎంపీపీ పదవులు, వజ్రపుకొత్తూరు జెడ్పీటీసీ స్థానాన్ని కేటాయించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిజేశారు.

యాదవులకు సముచిత స్థానం

- కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



టెక్కలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక న్యాయం పాటిస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎంపిక చేశారని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సీఎం జగన్ మరోసారి జిల్లాపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం యాదవులకు సముచిత స్థానం ఇచ్చారని తిలక్ గుర్తు చేశారు. జిల్లాకు చెందిన నర్తు రామారావుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంతో యాదవులకు రాజకీయంగా మరింత గుర్తింపు ఇచ్చారన్నారు. గత టీడీపీ హయాంలో కేవలం కొన్ని పెద్ద సామాజిక వర్గాలకు మాత్రమే పదవులు ఇచ్చేవారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అణగారిన వర్గాలతో పాటు ఇతర సామాజిక వర్గాలకు అత్యున్నత స్థానం కల్పిస్తున్నారనేందుకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికే నిదర్శనమని తిలక్ అన్నారు.

సముచిత గౌరవం



మాట్లాడుతున్న లోలాక్షి, కృష్ణారావు

కంచిలి: వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న నర్తు రామారావును ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారు చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సరైన గౌరవాన్ని ఇచ్చారని జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ నేత ఇప్పిలి కృష్ణారావు అన్నారు. నియోజకవర్గంలో పార్టీ కోసం రామారావు అహర్నిశలు కష్టపడ్డారన్నారు.